# ఆత్రేయపురంలో కోలాహలంగా నామినేషన్లు

## 17 గ్రామాల నుంచి 105 నామినేషన్లు



ఆత్రేయపురం ( జీవీస్బీ వార్త) అక్టోబర్ 24 : ఎంపీటీసీ ఎన్నికలకు గడువు ముగియడంతో శుక్రవారం కోలాహలంగా నామినేషన్ల పర్వం ముగిసింది. మండల పరిధిలోని 17 గ్రామాల నుంచి 19 ఎంపీటీసీ స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఈనెల 21 నుండి ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వివిధ పార్టీల అభ్యర్థుల నుంచి నామినేషన్లు సేకరించారు. శుక్రవారం నామినేషన్ల గడువు పూర్తి కావడంతో వివిధ పార్టీల నుండి 105 నామినేషన్లు అందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రుద్ర, ఎంపీడీవో పి వి ఆర్ కే రాజు , తహసిల్దార్ శ్రీరామచంద్రమూర్తిలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నుంచి 37 నామినేషన్లు, వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి 52, జనసేన పార్టీ నుంచి 8, ఇండిపెండెంట్లు 5, బిజెపి పార్టీ నుంచి 1, బి.ఎస్.పి నుంచి 2 నామినేషన్లు అందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

# శివకృష్ణ ఆలయాలకు లక్ష 116 రూపాయల విరాళం



గోకవరం జి ఎస్ బి వార్త అక్టోబర్ 24 : పద్మ ఇండస్ట్రీస్ కంచర్ల శ్రీనివాసరావు గారు వారి అబ్బాయి చైతన్య కలిసి వచ్చి మన శివకృష్ణాలయాలకు పెయింటింగ్ నిమిత్తం ఒక లక్ష 116 రూపాయలు 100116 ఇచ్చి ఉన్నారు వారికి రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి మరియు రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల్ స్వామి సర్వదా కాపాడి కరుణించాలని కోరుకుంటున్నాను ఇట్లు శివ విష్ణాలయ కమిటీ సభ్యులు

# గోకవరం సర్పంచ్ బరిలో యువకిశోరం పల్లెల బాబి!

## యువ నాయకత్వంపై గ్రామంలో ఆసక్తికర చర్చ..



గోకవరం అక్టోబర్ 24జి ఎస్ బి వార్త : మండల కేంద్రమైన గోకవరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పల్లెల బాబి సర్పంచ్ బరిలో నిలిచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో గ్రామ రాజకీయాల్లో యువ నాయకత్వంపై చర్చ మొదలైంది. యువతలో మంచి పట్టు.. అన్ని వర్గాలతో సత్సంబంధాలు! నిస్వార్థంగా, నిష్కల్మషంగా, ముక్కుసూటిగా వ్యవహరించే నాయకుడిగా గుర్తింపు పొందిన పల్లెల బాబికి గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా యువతలో ఆయనకు మంచి ఆదరణ ఉందని, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రధాన పోటీదారుగా నిలిచే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే అవినీతికి తావులేని పారదర్శక పాలన అందించడంతో పాటు, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాననే సంకల్పాన్ని బాబి ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు సమాచారం. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం తన ప్రాధాన్యతలుగా ఆయన ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. కులాలు, మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమన్యాయం చేస్తానని, అర్హత ఉన్నవారికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తాననే ఆయన వైఖరి స్థానికంగా చర్చనీయాంశంగా మారుతోంది. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతాననే సందేశంతో బాబి ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# గోకవరంలో నాలుగు ఎంపీటీసీ స్థానాలకు జనసేన నామినేషన్లు



గోకవరం, అక్టోబర్ 24 జి ఎస్ బి వార్త : గోకవరం మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో జనసేన పార్టీ తరఫున నాలుగు ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోని నాలుగు స్థానాల్లో పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో జనసేన నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

జనసేన పార్టీ తరఫున నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

- రంప ఎర్రంపాలెం ఎంపీటీసీ-2: నవనాశి విష్ణు
- గోకవరం ఎంపీటీసీ-4: పదిలం మురళి
- కామరాజుపేట ఎంపీటీసీ-2: గొల్లంపూడి ఆనంద్
- గోకవరం ఎంపీటీసీ-2: దోసపాటి సుబ్బారావు

మండలంలో నాలుగు ఎంపీటీసీ స్థానాలకు జనసేన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో పార్టీ శ్రేణుల్లో సందడి నెలకొంది. స్థానిక ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రావడం నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. అభ్యర్థులకు బీ-ఫారాలు అందించే బాధ్యతను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాలుగు స్థానాల్లో జనసేన అభ్యర్థులు బరిలో నిలవడంతో మండల రాజకీయాల్లో స్థానిక ఎన్నికల సందడి పెరిగింది.

# స్థానికం జనసేనదే..!

## .. జనసేన కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు



(పిఠాపురం, జి ఎస్ బి వార్త ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు విజయం దిశగా సాగుతున్నారని, పిఠాపురం నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు, మూడు మండల పరిషత్ లలో కూటమి నాయకులు విజయం సాధిస్తారని ఆయన చెప్పారు. దొరబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో గెలుపు గుర్రాలకు సీట్లు కేటాయించామన్నారు. జనసైనికులు అలుపెరగకుండా ప్రచారంలో పాల్గొంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు మూడువేల కోట్లకు పైగా అభివృద్ధి జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దాదాపు అన్ని శాఖల నుంచీ నిధులు నియోజకవర్గానికి తీసుకువచ్చారని చెప్పారు. తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, వీధి దీపాలు, సాగునీరు, కాలువల అభివృద్ధి, చెరువుల ఆధునీకరణ, రైతుల సంక్షేమం పై దృష్టి వుంచి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని చెప్పారు. ఈ అభివృద్ధి కూటమి నాయకులను గెలుపు బాటలో నిలుపుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ పవన్ కష్టం, ఆయన చేస్తున్న అభివృద్ధి చేరిందన్నారు. తాను సైతం నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహిస్తామన్నారు. జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు.

# స్వీకరించ బడిన 92 నామినేషన్లు అంగీకారం




గోకవరం అక్టోబర్ 24 జిఎస్బి వార్త : ది. 24.10.2026 ఉదయం 8 గంటల నుండి మండల ప్రజా పరిషత్ గోకవరం కార్యాలయం అందు mptc /Zptc-2026 ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీ ఘా. నాగమహేశ్వర రావు ్రాణ, ఐఔహీా మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు శ్రీ ఎ. గోవిందు,ఎజూాఎశ్రీ శ్రీ. రామకృష్ణ తహసిల్దార్ వారిచే 20 ఎజూ్ఎ స్థానాలకు స్వీకరించ0బడిన 92 నామినేషన్లు పరిశీలించబడ్డాయి అందు నలుగురు అభ్యర్థులు నామినేషన్స్ డూప్లికేట్ వేసి ఉన్నారు మొత్తం నామినేషన్స్ అన్నీ కూడా అంగీకరించబయు ని ఎన్ని క ల అధికారులు తెలిపారు

# ఆర్టీసీ బస్సును వెనుక నుండి ఢీకొన్న టిప్పర్ లారీ..

## ఇరువురికి తీవ్ర గాయాలు



గోకవరం జిఎస్బి వార్త అక్టోబర్ 24 : తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం జగన్నాధపురం సమీపంలో సింగరఅమ్మ చింత ఆలయం వద్ద గోకవరం వస్తు ప్రయాణికుల కోసం ఆగిన ఆర్టీసీ బస్సును వేగంగా వచ్చిన టిప్పల్లారి బలంగా డీ కొట్టింది . ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు గాక ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి స్వల్ప గాయైన వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఒకరు తొమ్మిదేళ్ల చిన్నారి వాసుదేవ అనీష్ ను గోకవరం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించారు ఆ చిన్నారికి రెండు కాళ్లు ఒక చేయి భాగం విరిగిపోయాయి అక్కడ చిన్నారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు మరొక బాలుడు 13 సంవత్సరాల వాసుదేవ ప్రభల్ అనే బాలుడి ని రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించారు ఆ బాలుడి వివరాలు తెలియాల్సి ఉంది ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు ..

# కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు 17 మంది ఆర్వోల నియామకం

## 66 డివిజన్ల ఎన్నికల నిర్వహణకు అధికారుల నియామకం

## ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాల ముసాయిదా ప్రచురణ



కాకినాడ సిటీ అక్టోబర్ 24 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లకు జరగనున్న కార్పొరేషన్ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 16 మంది రిటర్నింగ్ అధికారులను (ఆర్వోలు) నియమించగా, మేయర్ ఎన్నిక నిర్వహణకు ప్రత్యేకంగా మరో ఆర్వోను నియమించారు. దీంతో మొత్తం 17 మంది ఆర్వోలు ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కాకినాడ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన తహసీల్దార్లను కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులుగా నియమించిన అనంతరం కమిషనర్ వారి తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధివిధానాలు, అధికారుల బాధ్యతలు, ఎన్నికల నియమావళి అమలు తదితర అంశాలపై వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలతో కూడిన హ్యాండ్‌బుక్‌ను అధికారులకు అందజేశారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్ల ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అక్టోబర్ 24న ముసాయిదా రూపంలో ప్రచురించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ జాబితాలపై అభ్యంతరాలు, అభ్యర్థనలు ఉంటే అక్టోబర్ 27న సమర్పించవచ్చని తెలిపారు. వాటిని పరిశీలించిన అనంతరం అక్టోబర్ 28న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితాల ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్లలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, డీసీపీ కె.వి. కృష్ణారావు, మేనేజర్ శిరీష్ కుమార్, సూపరింటెండెంట్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యం



కాకినాడ సిటీ అక్టోబర్ 24 జి ఎస్ బి వార్త : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, స్వేచ్ఛాయుత, పారదర్శక వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించే క్రమంలో ఎస్పీ కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిందని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించామని తెలిపారు. నేడు జిల్లాలోని 20 మండలాల్లో నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు సజావుగా జరిగేలా పోలీసు శాఖ సమగ్ర భద్రతా ప్రణాళికతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీసు శాఖల నిర్దేశిత ప్రమాణాల ఆధారంగా జిల్లాలోని సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన చోట అదనపు బలగాలను మోహరించి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, కాకినాడ డిఎస్పీ ఎన్.ఎస్.వి.కె. దుర్గారావు, సర్పవరం సీఐ సీహెచ్. ప్రకాష్, ఎస్సైలు ఏసుబాబు, శ్రీనివాసు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేనకు ఓటు.. అభివృద్ధికి చోటు

## ..ప్రచారంలో బాలిపల్లి రాంబాబు



(పిఠాపురం, ) : జనసేనకు ఓటు వేయడం ద్వారా వార్డులో అభివృద్ధికి బాటలు వేసిన వారవుతారని పిఠాపురం 21వ వార్డు అభ్యర్థి బాలిపల్లి రాంబాబు అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేశారు. కరపత్రాలు పంచారు. వ్యక్తిగతంగా ఓటర్లను ఓటు అభ్యర్థించారు. బాలిపల్లి మాట్లాడుతూ గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జగ్గయ్య చెరువు అభివృద్ధి కోసం ఐదు కోట్లు రూపాయలకు పైగా ఖర్చు చేశారని అన్నారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించారన్నారు. అమృత్ పథకంలో ప్రతి ఇంటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే కాలనీలో ఇతర రోడ్లు సైతం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో గాది కోటేశ్వరరావు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు బాల్లిపల్లి అనిల్ కుమార్, రెడ్డెం జనార్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో గంజాయి, మాదకద్రవ్యాలను అరికట్టాలి :

## సీపీఎం డిమాండ్

### ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వ్యక్తిగత ఆరోపణలతో నగర గౌరవాన్ని దెబ్బతీయొద్దు

### గంజాయి రవాణాపై పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలి

### మీడియా సమావేశంలో సీపీఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు




కాకినాడ సిటీ అక్టోబర్ 24 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరంలో గంజాయి, మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని సీపీఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఉదయం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడారు. గత నాలుగు రోజులుగా కాకినాడ సిటీ ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు పరస్పరం మీడియా సమావేశాలు పెట్టి వ్యక్తిగత ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం నగర గౌరవానికి భంగం కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై పార్లమెంటరీ భాషలో రాజకీయ విమర్శలు చేసుకోవడంలో తప్పులేదని, కానీ వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సరికాదని హితవు పలికారు. అధికారంలో ఉన్నవారు ఏ విధంగా సంపాదించుకోవచ్చో వారి మాటల ద్వారానే స్పష్టమవుతోందని ఎద్దేవా చేశారు. ఇరు నేతల మాటల ద్వారా నగరంలో గంజాయి ఏ స్థాయిలో స్వైరవిహారం చేస్తోందో అర్థమవుతోందన్నారు. మాజీ ఎమ్మెల్యే దీనిపై సీబీఐ విచారణ కోరడం, ప్రస్తుత ఎమ్మెల్యే గంజాయి విషయంలో రాజీపడేది లేదని చెప్పడం మంచిదే అయినా, అసలు పోలీసు యంత్రాంగం ఏం చేస్తోందని వీరబాబు ప్రశ్నించారు. ప్రజా సంఘాల ధర్నాలు, ఆందోళనల వేళ ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేస్తూ అత్యుత్సాహం చూపే పోలీసులు.. గంజాయి, మత్తు పదార్థాల నిరోధంపై ఎందుకు ప్రత్యేక దృష్టి సారించడం లేదని నిలదీశారు. గతంలో నెల్లూరులో సీపీఎం కార్యకర్త, కళాకారుడు పెంచలయ్య గంజాయి మాఫియా చేతిలో హత్యకు గురయ్యారని, కాకినాడలో సీనియర్ జర్నలిస్టుపై జరిగిన దాడితో పాటు రెల్లి వీధి యువకుడి హత్య వెనుక కూడా గంజాయి ప్రభావం ఉందని పేర్కొన్నారు. సీపీఎం బృందాలు పర్యటించినప్పుడు శివారు ప్రాంతాల మహిళలు గంజాయి బ్యాచ్‌ల వల్ల తీవ్ర భయాందోళనలకు గురవుతున్నట్లు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. రైల్వే ట్రాక్‌లు, ఫ్లైఓవర్ల కింద, దుమ్ములుపేట, ఏటిమొగ అపార్ట్‌మెంట్ల పరిసరాలు, తూరంగి, ఇంద్రపాలెం వంటి ప్రాంతాలు గంజాయికి అడ్డాలుగా మారాయని ఆరోపించారు. ఆయా ప్రాంతాల్లో తక్షణమే వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీసులు కేవలం ప్రధాన రహదారులకే పరిమితం కాకుండా రాత్రిపూట శివారు కాలనీల్లోనూ పెట్రోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నేతలు వ్యక్తిగత దూషణలు మాని, నగర సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, కాకినాడను గంజాయి రహిత శాంతి నిలయంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, కె. నాగజ్యోతి, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసత్యదేవుని ప్రాకారసేవ

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తజనం



అన్నవరం,(జి ఎస్ బి వార్త) ,అక్టోబర్ - 24. కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం సందర్భంగా శ్రీ సత్యదేవుడు, అమ్మవారు తిరుచ్చిపై ఆలయ ప్రాకారం చుట్టూ వైభవంగా ఊరేగారు. ఉదయం ఆలయ అర్చకులు శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పములతో అలంకరించి తిరుచ్చిపై ఆశీనులు గావించారు. వేదపండితుల మంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తుల నడుమ ప్రాకార సేవ ఆద్యంతం వైభవంగా సాగింది.కార్యక్రమంలో ఆలయ అర్చకులు కంచిభట్ల రాంకుమార్,వేధపండితులు,దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ మాఫియా డాన్ ద్వారంపూడి ఆటలు సాగనివ్వం :

## టీడీపీ, కూటమి నేతల తీవ్ర హెచ్చరిక




కాకినాడ సిటీ అక్టోబర్ 24 జి ఎస్ బి వార్త : అక్రమాలు, దందాలు, డ్రగ్స్ మాఫియాతో కాకినాడ ప్రతిష్టను దిగజార్చిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజల చేతిలో 56 వేలకు పైగా ఓట్ల తేడాతో చిత్తుగా ఓడినా ఆయన అహంకారం, అవినీతి బుద్ధి మారలేదని టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, టౌన్ సెక్రటరీ తుమ్మల రమేష్ ధ్వజమెత్తారు.కేరళ ఎయిర్‌పోర్టులో 3 కిలోల మాదకద్రవ్యాలతో పట్టుబడిన అంతర్జాతీయ స్మగ్లర్ రోకళ్ల సత్య వ్యవహారానికి అసలు కింగ్‌పిన్ ద్వారంపూడేనని మల్లిపూడి వీరు ఆరోపించారు. సత్య అరెస్ట్‌తో తన బండారం బయటపడుతుందనే భయంతోనే అతడిని వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో దొరికిన వేల కోట్ల హెరాయిన్ దందా, విజయవాడ కేంద్రంగా నడిచిన 'ఆశీ ట్రేడింగ్ కంపెనీ' అక్రమ వ్యవహారాలతోనూ ద్వారంపూడికిసంబంధాలున్నాయని తుమ్మల రమేష్ ఆరోపించారు. కాకినాడను గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగామార్చారనిమండిపడ్డారు.గత ప్రభుత్వంలో పేదల ఇళ్ల స్థలాల సేకరణ పేరుతో భారీ దోపిడీకి పాల్పడ్డారని నేతలు ఆరోపించారు. నివాసానికి పనికిరాని బీచ్ రోడ్డులోని 550 ఎకరాల భూమిని ఎకరానికి రూ.25 లక్షల చొప్పున అక్రమంగా ముట్టజెప్పారని, కొండలను తవ్వి ఫిల్లింగ్ పనుల ముసుగులో ఎకరానికి మరో రూ.16 లక్షలు లూటీ చేస్తూ ఏకంగా రూ.150 కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని పేర్కొన్నారు. కూటమి హెచ్చరిక బీసీల ఎదుగుదలను జీర్ణించుకోలేక ద్వారంపూడి తరచూ వారిపై పెత్తందారీ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని, ఇకపై బీసీలను కించపరిస్తే కాకినాడ గడ్డపై తిరగనిచ్చే ప్రసక్తే లేదని తుమ్మల రమేష్ హెచ్చరించారు. గతంలో తన అక్రమాలను ప్రశ్నించిన జనసేన వీర మహిళలపై రౌడీలతో దాడులు చేయించిన చరిత్ర ఆయనదని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లను విమర్శించే నైతిక హక్కు ద్వారంపూడికి లేదని, వెంటనే బీసీలకు, ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని... లేనిపక్షంలో కూటమి శ్రేణుల ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శెట్టి బలిజి కార్పొరేషన్ డైరెక్టర్ ఓమి బాలాజీ, మాజీ కార్పొరేటర్ చింతలపూడి రవి, తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం లోనే పూర్తి అభివృద్ధి...

## కూటమి ప్రచారంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగనాగ్

సామర్లకోట, అక్టోబర్ 24, జి ఎస్ బి వార్త : నవంబర్ 1 తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కూటమి అభ్యర్ధులను గెలిపించాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సామర్లకోట మున్సిపాలిటీలోని 9, 10 వార్డులలో చైర్మన్ అభ్యర్థి పిట్టా జానకి రామారావు, 9 వార్డు తెదేపా కౌన్సిలర్ అభ్యర్థి ఇంజుమల్ల నిర్మలా దేవి బాలకృష్ణ,10వ వార్డు టీడీపీ అభ్యర్థి చింతపల్లి సాత్విక్ శ్రీ అభినవ్ ను గెలిపించాలని కోరుతూ రంగనాగ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాగ్, అభ్యర్ధులు మాట్లాడుతూ కూటమి అభ్యర్ధుల గెలుపుతోనే పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో సామర్లకోట పట్టణం అన్ని విధాల అభివృద్ధి చెందిందని, రానున్న రోజుల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్భాటంగా చైర్మన్ అభ్యర్ధి జానకి రామారావు అనుచరులు, అభిమానులు కలసి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కంటే జగదీష్ మోహన్, సూరజ్, కొండపల్లి శ్రీను, ఎస్ కె జిలానీ, చంద్రశేఖర్, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# సినీ కబుర్లు

## తేజ సజ్జాకు బాలీవుడ్ గాడ్ ఫాదర్ సపోర్ట్..



సినిమా ఇండస్ట్రీలో ఎదగాలంటే టాలెంట్‌తో పాటు మంచి పరిచయాలు కూడా అవసరమని చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా బాలీవుడ్‌లో స్టార్ కిడ్స్‌కు కొంతమంది ప్రముఖ నిర్మాతలు.. అండగా నిలుస్తారనే చర్చ ఎప్పటి నుంచో ఐ ఇండస్ట్రీలో కొనసాగుతూనే ఉంది. అలాంటి వారిలో కరణ్ జోహార్ పేరు ముందుగా వినిపిస్తుంది. అయితే ఇప్పుడు ఎలాంటి సినిమా బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న.. తేజ సజ్జాకు కరణ్ జోహార్ సపోర్ట్ ఇవ్వడం ప్రస్తుతం అందరిలోనూ ఆసక్తి కలిగిస్తోంది. తేజ సజ్జా ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేని నటుడు. బాలనటుడిగా కెరీర్ ప్రారంభించిన ఆయన, హీరోగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా హనుమాన్ సినిమాతో ఆయనకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించింది. తన నటన, కథల ఎంపికతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఇప్పుడు తేజ సజ్జా మరో కొత్త బాధ్యత తీసుకున్నారు. ప్రముఖ రియాలిటీ షో 'ది ట్రైటర్స్' తెలుగు వెర్షన్‌కు ఆయన హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. బాలీవుడ్‌లో కరణ్ జోహార్ ప్రముఖ దర్శకుడు, నిర్మాత మాత్రమే కాదు.. రియాలిటీ షోలకు కూడా మంచి హోస్ట్‌గా గుర్తింపు పొందారు. ది ట్రైటర్స్ హిందీ వెర్షన్‌కు ఆయన హోస్ట్‌గా వ్యవహరించారు. ఈ గేమ్‌లో మోసాలు, వ్యూహాలు, అనూహ్య మలుపులు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఇప్పుడు అదే కార్యక్రమానికి తెలుగు వెర్షన్‌లో తేజ సజ్జా హోస్ట్‌గా వ్యవహరిస్తుండటంతో కరణ్ జోహార్ ఆయనకు మద్దతుగా నిలిచారు. తేజకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనను ప్రోత్సహించడం రెండు భాషల కార్యక్రమాల మధ్య ఆసక్తికరమైన అనుబంధాన్ని చూపిస్తోంది. బాలీవుడ్‌లో స్టార్ కిడ్స్‌కు కరణ్ జోహార్ అండగా ఉంటారనే విమర్శలు గతంలో చాలాసార్లు వినిపించాయి. కంగనా రనౌత్ కూడా ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేశారు. అయితే తేజ సజ్జా విషయంలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. సినిమా కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాకపోయినా తన ప్రతిభతో ఎదిగిన తేజకు ఇప్పుడు ప్రముఖ బాలీవుడ్ వ్యక్తి నుంచి ప్రోత్సాహం లభించడం అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తోంది. 'ది ట్రైటర్స్' తెలుగు వెర్షన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది. ఈ షోతో తేజ సజ్జా హోస్ట్‌గా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటారో చూడాలి.

## రాధేశ్యామ్.. నీల్ కామెంట్‌కు అసలు అర్థమేంటి?



సినిమా ఏదైనా సరే.. అందులో తనదైన ముద్ర కనిపించాలను కుంటారు దర్శకులు. ముఖ్యంగా స్టోరీకి తగ్గ ఎన్విరాన్మెంట్ ను స్క్రీన్ పై చూపించేందుకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తుంటారు. అయితే ఇదే విషయం ఇప్పుడు రెబల్ స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ మధ్య జరిగిన ఫన్నీ కన్వర్జేషన్ తో చర్చనీయాంశమైంది. ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాను గుర్తు చేస్తూ నీల్ వేసిన పంచ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అయితే ఆ కామెంట్ వెనుక ఉన్న అసలు విషయం ఏంటనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రశాంత్ నీల్ ప్రెజెంటర్ గా వ్యవహరించిన లేటెస్ట్ హారర్ థ్రిల్లర్ 418 సినిమా ప్రమోషన్లలో ఫన్నీ కన్వర్జేషన్ ఇప్పుడు ఫుల్ వైరల్ అవుతోంది. కీర్తన్ గౌడ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల తదితరులు నటించారు. ఆ సినిమా ట్రైలర్ చూసిన ప్రభాస్.. మూవీ టీమ్ కు బెస్ట్ విషెస్ చెప్పారు. ఆ సమయంలో ప్రశాంత్ నీల్ తో సరదాగా మాట్లాడారు. 418 విజువల్స్ డార్క్ గా ఉన్నాయని, మీ మూవీల్లో కనిపించే ఎన్విరాన్మెంట్ ఇందులోనూ ఉందని ప్రభాస్ అన్నారు. దీంతో నీల్ వెంటనే.. మరి దీన్ని రాధేశ్యామ్ లా తీస్తే బాగుండదు కదన్నా అంటూ పంచ్ వేశారు. దీంతో ప్రభాస్ నవ్వుతూ.. సలార్ 2 షూటింగ్ లో నీ సంగతి చెబుతా అంటూ సరదాగా వార్నింగ్ ఇచ్చారు. అయితే ప్రశాంత్ నీల్ చేసిన కామెంట్ ను కేవలం ప్రభాస్ సినిమాపై వేసిన సెటైర్ గా చూడలేం. ా రెండు సినిమాల కథలు, వాటి బ్యాక్ డ్రాప్స్, స్క్రీన్ పై కనిపించే విధానం ఎంత భిన్నంగా ఉంటాయో ఆ కన్వర్జేషన్ చెబుతోంది. రాధేశ్యామ్ ఒక ప్రేమకథ. విక్రమాదిత్య, ప్రేరణల మధ్య సాగే లవ్ జర్నీనే మెయిన్ అట్రాక్షన్. అందులో ప్రేమ, విధి, ఎమోషన్స్ కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుంది. మరోవైపు 418 హారర్ థ్రిల్లర్. ప్రేక్షకుల్లో భయాన్ని కలిగించే వాతావరణం, డార్క్ మోడ్ ఇలాంటి సినిమాలకు అవసరం. అందుకే ఆ రెండు సినిమాల విజువల్స్ మధ్య తేడా ఉండటం సహజం. ప్రశాంత్ నీల్ సినిమాలను గమనిస్తే.. డార్క్ విజువల్స్, స్ట్రాంగ్ రోల్స్, భారీ యాక్షన్ సీన్స్ ఎక్కువగా కనిపిస్తాయి. కేజీఎఫ్, సలార్ సినిమాల్లోనూ ఆ స్టైల్ క్లియర్ గా కనిపించింది. అయితే ఆయన సమర్పించిన 418 కూడా అదే తరహా విజువల్స్ తో ఉండటాన్ని ప్రభాస్ ప్రస్తావించారు. దానికి నీల్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. హారర్ సినిమాను రాధేశ్యామ్ లా చూపిస్తే దాని అసలు వాతావరణం దెబ్బతింటుందనే అర్థంలో ఆయన అన్నారు. అయితే ఆ కామెంట్స్ ను ప్రభాస్ పై వ్యక్తిగత విమర్శగా చూడాల్సిన అవసరం లేదు. ఇద్దరి మధ్య ఉన్న ఫ్రెండ్ షిప్, చనువు కారణంగానే ఆ కన్వర్జేషన్ సాగింది. కానీ రాధేశ్యామ్ మూవీ బాక్సాఫీస్ వద్ద అనుకున్న రిజల్ట్ ను అందుకోకపోవడంతో, ఆ మూవీ పేరు ప్రస్తావనకు రావడం కొందరి దృష్టిని ఆకర్షించింది.

## కాజల్ ఫ్యాన్స్‌కి షాక్ నా? సర్‌ప్రైజ్ నా? మండోదరి మాస్టర్ ప్లాన్ ఇదే!



నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోనన ప్రతిష్ఠాత్మక -రామాయణం- ప్రాజెక్ట్‌లో చందమామ కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటిస్తోందనే వార్త తొలి నుంచి ఆసక్తిని రేకెత్తిస్తుంది. అయితే ఇటీవల వెలువడుతున్న ప్రమోషనల్ కంటెంట్‌లో కాజల్ ఎక్కడా? కనిపించకపోవడంతో ఆమె పాత్రను తొలగించారా లేదా తగ్గించారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. కానీ ఒక స్టార్ నటిని సినిమాలోకి తీసుకోవడం వెనుక ఉన్న అసలు వ్యూహం స్క్రీన్ టైమ్ మాత్రమే కాదని.. కథలో ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యమే కీలకమని గుర్తించాల్సిన అవసరం ఉంది. ఇతిహాస ఆధారిత సినిమాల్లో ప్రధాన పాత్రలతో పాటు సహాయ పాత్రల నిర్మాణంలో వైవిధ్యమైన శైలి కనిపిస్తుంది. సాధారణ వాణిజ్య చిత్రాల్లో పెద్ద నటి నటిస్తుందంటే ఆమెకు ఎక్కువ సన్నివేశాలు.. పాటలు ఉంటాయని ఆశిస్తారు. కానీ రామాయణం వంటి పౌరాణిక కథల్లో ప్రతి పాత్రకు దానికి కేటాయించిన నిర్దిష్ట సమయమే ఉంటుంది. రావణాసురుడి భార్యగా మండోదరి పాత్రకు కథాగమనంలో ప్రాముఖ్యత ఉంది. లంకలో పరిణామాలు, రావణుడి నిర్ణయాలు, సీతాపహరణం తర్వాత జరిగే అంతర్గత మథనాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన పాత్ర అది. మొదటి భాగంలో ఈ పాత్రకు ఎంత సమయం దక్కిందనే దానికంటే? లంక నేపథ్యాన్ని, రావణుడి వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించడంలో ఆమె పాత్ర ఎలాంటి ఇంపాక్ట్ చూపించిందనేదే ముఖ్యం. ఇక ప్రమోషన్లలో నటుడు కనిపించకపోవడాన్ని బట్టి ఆ పాత్ర తీసివేశారనో? ప్రాధాన్యం తగ్గించారనో? నిర్ధారించడం తొందరపాటే అవుతుంది. మేకర్స్ అనుసరించే ప్రచార వ్యూహాల్లో కొన్ని పాత్రలను సస్పెన్స్‌గా ఉంచడం ఒక భాగం. కథలో కీలక మలుపులను .. పాత్రల రూపకల్పనను ముందే బహిర్గతం చేయకుండా సీక్రెట్‌గా ఉంచేందుకు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. గతంలో లారా దత్తా .. ఇతర నటీనటుల విషయంలో జరిగిన ప్రచారంతో పోల్చి చూస్తూ కాజల్ పాత్రపై నిర్ణయానికి రావడం సరికాదు. చిత్రబృందం అధికారికంగా వెల్లడించే వరకు ఊహాగానాలకు బదులు నిర్మాణ వ్యూహంగా చూడటం సరైన పద్ధతి. -రామాయణం- రెండు భాగాలుగా రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో పాత్రల విభాగాన్ని వ్యూహాత్మకంగా ప్లాన్ చేసి ఉండే అవకాశం ఉంది. లంక నేపథ్యం, రావణుడి పాత్ర తీవ్రత, యుద్ధ ఘట్టాలు ఎక్కువగా రెండో భాగంలోనే ఊపందుకుంటాయి. కాబట్టి మొదటి భాగంలో మండోదరి పాత్ర పరిచయానికే పరిమితమై రెండో భాగంలో కథను ముందుకు నడిపే శక్తివంతమైన సన్నివేశాలతో రూపుదిద్దుకునే అవకాశం ఉంది. ఒక నటిగా కాజల్ ఇమేజ్‌ను మొదటి భాగం ప్రమోషన్ల ఆధారంగా అంచనా వేయడం కంటే? రెండు భాగాల విస్తృతిలో ఆమె పాత్ర ప్రాధాన్యతను చూడాల్సి ఉంటుంది. కాజల్ అగర్వాల్ వంటి స్టార్ హీరోయిన్ ఒక ప్రాజెక్ట్‌లోకి వచ్చిందంటే ఆమెకు తగిన రీతిలోనే స్క్రీన్ స్పేస్ ఉంటుందని భావిస్తారు. అయితే అధికారిక సమాచారం లేని చోట గాసిప్స్ పుట్టుకురావడం సహజం. ప్రమోషన్ల ద్వారా ప్రేక్షకులు పొందే సంకేతాలు, అధికారిక అప్‌డేట్స్ లేకపోవడం వల్ల కలిగే గందరగోళం... సినిమాలపై ఊహాగానాలను మరింత పెంచుతాయి. సమగ్రంగా పరిశీలిస్తే కాజల్ అగర్వాల్ -రామాయణం-లో చేసేది చిన్న పాత్ర అయినా? అది కథా నిర్మాణంలో కీలకమైన మలుపుగా మారే అవకాశాలు ఉన్నాయి. స్టార్ ఇమేజ్‌తో పనిలేకుండా కథకు అవసరమైన రీతిలో పాత్రను తీర్చిదిద్ది ఉంటే తక్కువ స్క్రీన్ టైమ్‌లోనే కాజల్ నటనతో చెరగని ముద్ర వేసే అవకాశం ఉంటుంది. రూమర్లకు అతీతంగా వెండితెరపై మండోదరిగా కాజల్ ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడటానికి విడుదల వరకు వేచి చూడాల్సిందే.

## ఎంత పని చేశావ్ విశ్వక్ సేన్.. మంచి దర్శకుడిని చెడగొట్టావ్!



యంగ్ హీరో విశ్వక్‌సేన్ వచ్చేవారం దీపావళి సందర్భంగా 'కల్ట్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తన గత చిత్రాలు లైలా, ఫంకీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడలేదు. దాంతో తానే స్వయంగా దర్శకత్వ బాధ్యతలు చేపట్టి ఈ సినిమాను తీశాడు. గతంలో ఈయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలకు మంచి స్పందన వచ్చింది. నటుడిగా, దర్శకుడిగా విశ్వక్‌సేన్ ఆ సినిమాలతో ప్రశంసలు దక్కించుకున్నాడు. అందుకే మరోసారి అదే ప్రయత్నం చేయాలనే ఉద్దేశంతో కల్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. త్రివిక్రమ్ మూవీ పోటీగా ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో కల్ట్ ను అక్టోబర్ 30న విడుదల చేయబోతున్నారు. ఇటీవల తన కల్ట్ సినిమా ప్రమోషన్‌లో భాగంగా విశ్వక్‌సేన్ మాట్లాడుతూ దర్శకుడు, నటుడు అయిన తరుణ్ భాస్కర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. తరుణ్ భాస్కర్ నటుడిగా వరుస సినిమాలు... దర్శకుడిగా పరిచయం అయ్యి, నటుడిగా వరుస సినిమాలు చేస్తూ, హీరోగానూ ఎంట్రీ ఇచ్చిన తరుణ్ భాస్కర్ ఫిల్మోగ్రఫీ చూస్తే మొదటగా మహానటి సినిమాలో సింగీతం శ్రీనివాస్ పాత్రలో కనిపించారు. ఆ సినిమాలో చాలా మంది దర్శకులు గెస్ట్ రోల్‌లో కనిపించారు. అందులో తరుణ్ భాస్కర్ ఒకడు. ఆ తర్వాత తరుణ్ భాస్కర్ సినిమాలు చేయాలని అనుకోలేదట. కానీ విశ్వక్‌సేన్ మూడు నెలలు వెంటపడి మరీ తన 'ఫలక్‌నామా దాస్' సినిమాలో నటింపజేశాడట. ఈ విషయాన్ని స్వయంగా విశ్వక్ సేన్ చెప్పుకొచ్చాడు. తాను దర్శకత్వం వహించిన ఫలక్‌నామా దాస్ సినిమాలో ఎస్ఐ క్యారెక్టర్‌ను తరుణ్ భాస్కర్‌తో చేయించేందుకు మూడు నెలలు ఆయన చుట్టూ తిరిగాను. కానీ నటన తనకు సెట్ కాదని తిరస్కరిస్తూ వచ్చాడు. ఒకరోజు అన్నపూర్ణ స్టూడియోలో ఒక సినిమా కోసం ఫోటో షూట్ లో తరుణ్ పాల్గొంటున్నాడని తెలిసి వెళ్లి బిస్కట్ ఇచ్చాను. విశ్వక్ సేన్ మూవీ ఫలక్‌నుమా దాస్... నా సినిమాలో చేయమంటే ఇంట్రస్ట్ లేదని బిస్కట్‌లు వేసిన తరుణ్ ఇప్పుడు మరో సినిమాలో నటించేందుకు రెడీ కావడంతో కౌంటర్‌గా నేను బిస్కట్ చేతిలో పెట్టాను. దాంతో తరుణ్‌కి అర్థం అయ్యి నా సినిమాలో నటించేందుకు ఒప్పుకున్నాడని విశ్వక్‌సేన్ అప్పటి విషయాలను గుర్తు చేసుకున్నాడు. ఇప్పుడు తీరికలేనంతగా వరుస సినిమాలు చేస్తున్నాడు. తరుణ్ కి మొహమాటం ఎక్కువ, అందుకే ఎవరు అడిగినా వారి సినిమాల్లో నటిస్తున్నాడని విశ్వక్ సేన్ అన్నాడు. ఇప్పుడు తరుణ్ వరుస సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరోగా నటించడంకు ప్రధాన కారణం ఫలక్‌నామా దాస్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే కొందరు సోషల్ మీడియాలో విశ్వక్‌సేన్ ను ఉద్దేశించి ఫన్నీగా, మంచి దర్శకుడిని దూరం చేశావు, దర్శకుడిగా ఎన్నో సినిమాలు చేయాల్సిన తరుణ్ ను పూర్తిగా నటుడిగా మారేలా చేశావు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దర్శకుడిగా వరుస సినిమాలు... దర్శకుడిగా తరుణ్ భాస్కర్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం అవుతున్నా ఇప్పటి వరకు ఆయన నుండి కేవలం మూడు సినిమాలు మాత్రమే వచ్చాయి. నటుడిగా వరుస సినిమాలు చేస్తున్న కారణంగానే దర్శకుడిగా సినిమాలు చేయడం లేదు. పెళ్లి చూపులు వంటి విభిన్నమైన సినిమాలను చేయగల సత్తా ఉన్న దర్శకుడు, మంచి కంటెంట్ ఓరియంటెడ్ సినిమాలు చేసే సత్తా ఉన్న దర్శకుడు తరుణ్ భాస్కర్, అలాంటి తరుణ్ భాస్కర్ నుంచి వచ్చే మంచి సినిమాలను ఆయన నటుడిగా మారడం వల్ల మిస్ అవుతున్నామని చాలా మంది భావిస్తున్నారు. నటన అనేది ఎవరైనా చేస్తారు, కానీ దర్శకత్వం అనేది ఆయనకు మాత్రమే సాధ్యం, పైగా ఆయన మార్క్ సినిమాలు ఆయన మాత్రమే చేయగలడు. ఇప్పుడు ఆయన మార్క్ సినిమాలన్నీ మిస్ అవుతున్నామని ఆయన్ను దర్శకుడిగా అభిమానించే వారు అంటున్నారు. ఇదంతా కూడా విశ్వక్ సేన్ వల్లే అని కొందరు ఫన్నీగా విశ్వక్‌సేన్ ను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. మరి దీనికి విశ్వక్ సేన్ నుంచి ఎలాంటి స్పందన వస్తుంది అనేది చూడాలి.

## కృతి సనోన్ కంటే ముందే AI ముప్పు పసిగట్టిన టాప్-10 స్టార్లు



కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో చలనచిత్ర పరిశ్రమకు చెందిన పలువురు అగ్ర నటీనటులు- దిగ్గజ దర్శకులు దీని వల్ల కలిగే ముప్పుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బాలీవుడ్ యంగ్ హీరోయిన్ కృతి సనన్ ఓ ప్రయివేట్ చానెల్ సమ్మిట్‌లో -ది మేకింగ్ ఆఫ్ ఎ మోడర్న్ స్టార్- అనే అంశంపై ప్రసంగిస్తూ ఏఐ గురించి ప్రత్యేకంగా ప్రస్థావిస్తూ అది తమను భయపెడుతోందని వ్యాఖ్యానించారు. టెక్నాలజీ వృద్ధికి మద్దతు తెలిపినా.. ఏఐ అనేది ఎంత పదునైన సాధనమో అంత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందంటూ హెచ్చరించారు. డిజిటల్ భద్రత, వ్యక్తిగత హక్కుల పరిరక్షణకు ఏఐ విసిరే సవాళ్లను ఎదుర్కొనేందుకు చట్టపరమైన నిబంధనలు ఇంకా పూర్తిస్థాయిలో సిద్ధం కాలేదని కృతి సనన్ కుండబద్దలు కొట్టారు. అసలైన ఫోటోలకు, ఏఐ సృష్టించిన చిత్రాలకు తేడా గుర్తుపట్టలేనంతగా సరిహద్దులు చెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తమ రూపం లేదా డీప్‌ఫేక్స్ దుర్వినియోగం అయినప్పుడు రిపోర్ట్ చేయడానికి సరైన కేటగిరీలు లేదా ఆప్షన్లు కూడా లేకపోవడాన్ని తప్పుబట్టారు. సాంకేతికత పరిగెడుతున్నంత వేగంగా ప్లాట్‌ఫారమ్‌లు, చట్టాలు మారడం లేదని కృతి వ్యాఖ్యానించారు. అయితే కృతి సనన్ కంటే ముందే హాలీవుడ్, ఇండియన్ చిత్రసీమలకు చెందిన పలువురు అగ్ర తారలు ఏఐ భయాలపై గళమెత్తారు. హాలీవుడ్‌లో స్కార్లెట్ జోహాన్సన్ , టామ్ హాంక్స్ వంటి ప్రముఖులు ఏఐ దుర్వినియోగంపై ఏకంగా చట్టపరమైన పోరాటాలు చేశారు. తన అనుమతి లేకుండా ఓపెన్ ఏఐ తన గొంతును అనుకరించే ప్రయత్నం చేసిందని స్కార్లెట్ జోహాన్సన్ ఆగ్రహం వ్యక్తం చేయగా.. తన రూపం- గొంతును ఏఐ డీప్‌ఫేక్స్ ద్వారా ఫ్రాడ్ ప్రకటనల్లో దుర్వినియోగం చేయడంపై టామ్ హాంక్స్ అభిమానులను హెచ్చరిస్తూ ఇటువంటి టెక్నాలజీ తీవ్ర భయాందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది దిగ్గజ దర్శకులు స్టీవెన్ స్పిల్‌బర్గ్, జేమ్స్ కేమరూన్ వంటి వారు సైతం ఏఐ ద్వారా సృష్టించే కంటెంట్ మానవ భావోద్వేగాలను, కళాత్మక ఆత్మను ఎప్పటికీ భర్తీ చేయలేదని తేల్చిచెప్పారు. నటుల హావభావాలు, గొంతును డిజిటల్‌గా కాపీ చేసి వాడుకోవడం వల్ల భవిష్యత్తులో ఆర్టిస్టులు, రచయితల ఉపాధి దెబ్బతింటుందనే భయంతో హాలీవుడ్‌లో ప్రధాన సంఘాలు భారీ సమ్మెలు కూడా చేపట్టాయి. టెక్నాలజీ అనేది ఒక సాధనంగా మాత్రమే ఉపయోగపడాలే తప్ప.. కళాకారుల ఉనికినే ప్రశ్నించేలా మారకూడదని వారు ఘాటుగా స్పష్టం చేశారు. భారతీయ చిత్రసీమలో కూడా అనిల్ కపూర్, కమల్ హాసన్ వంటి సీనియర్ అగ్ర నటులు ఏఐ విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అనిల్ కపూర్ తన పేరు, గొంతు, హావభావాలు ఏఐ ద్వారా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించి -పర్సనాలిటీ రైట్స్- రక్షణ పొంది ట్రెండ్ సెట్ చేశారు. మరోవైపు విశ్వనటుడు కమల్ హాసన్ ఏఐ సాంకేతికతను సినిమా రంగంలో సరైన రీతిలో ఎలా ఉపయోగించాలి, దానివల్ల వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో స్వయంగా తెలుసుకోవడానికి అమెరికా వెళ్లి ప్రత్యేకంగా కోర్సులో చేరడం సినీ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. చిరంజీవి, నాగార్జున, ఎన్టీఆర్ వంటి అగ్రతారలు పర్సనాలిటీ రైట్స్ కోసం కోర్టు పోరాటంలో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Traders Body Rahul to Defer Nov 1 Rally, Warns of Rs 10,000 Cr Trade Loss



New Delhi: The Chamber of Trade and Industry (CTI) has urged Congress leader Rahul Gandhi to postpone the INDIA bloc's November 1 rally at Delhi's Ramlila Maidan until after November 10, warning that it could disrupt business worth Rs 10,000 crore during the peak Diwali shopping season. In a letter to Gandhi, the Leader of the Opposition in Lok Sabha, CTI chairman Brijesh Goyal said the rally could affect wholesale and retail markets around Ramlila Maidan at a time when traders expect heavy customer footfall ahead of Dhanteras and Diwali.

Goyal said Delhi records business worth around Rs 25,000 crore across sectors such as gold and silver, electronics, clothing, utensils, dry fruits, sweets, automobiles, property and gift items around Dhanteras, which falls on November 6 this year. Diwali will be celebrated on November 8, followed by Bhai Dooj on November 10. The traders' body said markets generally see increased activity about a week before the festivals, making the timing of the rally a matter of concern for traders.

According to the CTI's assessment, traders in Delhi have already suffered losses of around Rs 3,000 crore in October due to rallies, marches and road closures in Connaught Place, India Gate and central Delhi. The disruptions affected the movement of goods to wholesale markets and reduced customer footfall at retail outlets, it claimed. The organisation also pointed to around 20 wholesale and retail markets within a five-kilometre radius of Ramlila Maidan, including Chandni Chowk, Sadar Bazar, Chawri Bazar, Bhagirath Palace, Khari Baoli, Kashmere Gate, Nai Sarak, Mori Gate, Kinari Bazar, Dariba, Daryaganj, Ajmeri Gate, Jama Masjid, Karol Bagh and Azad Market.

These markets supply goods to different parts of the country, and traffic diversions, barricading and possible restrictions on public transport during the rally could disrupt business operations, CTI said. Goyal expressed concern over the possible inconvenience to traders and buyers travelling to Delhi from other states through the Old Delhi and New Delhi railway stations. He said restrictions on roads and heavy crowds could discourage outstation buyers from visiting the capital during the festive season.

